మరోసారి అవకాశమిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, చిట్యాల మండలాల్లో ఎన్నికల ప్రచారం

రామన్నపేట : కక్కిరేణి రోడ్‌షోలో నమస్కరిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట, నవంబర్ 11 : ఎమ్మెల్యేగా మరోసారి అవకాశ మిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కుంకుడుపాముల, ఎన్నారం, కక్కిరేణి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి తనకు కేటాయించిన కారు గుర్తుపై ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కేసీఆరే బలమని, వేరే ఎవరు వచ్చిని అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తారన్నారు. ఒక కుటుంబం లాగా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు తీసుకెళ్తూ దేశం గర్వించే విధంగా అవార్డులు, ప్రశంసలు పొందుతున్నామన్నారు. ప్రాణాలను తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కుర్చీలకోసం కొట్లాడుకునే దొంగల చేతిలో పెట్టొదన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. తెలంగాణ లోని సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారమవుతూ ఇప్పుడిప్పుడే రాష్ట్రం పచ్చబడుతుందన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో నాలుగేండ్లలో జరిగిన అభివృద్ధిని ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని ప్రజలే బేరీజు వేసుకొని ఓటు వేయాలన్నారు. సొమ్ముడు చిరుమర్తి లింగయ్యను మరోసారి గెలిపించి గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న పాలనను కొనసాగించుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సర్పంచులు పిట్ట కృష్ణా రెడ్డి, మెట్టు మహేందర్‌రెడ్డి, బొక్క యాదిరెడ్డి, ముత్యాల సుజాత, ఉపసర్పంచ్ ముప్పిడి దయాకర్, పులిగిల్ల పరమేశ్, కొండూరి శంకర్, గుండు రమేశ్ నాయకులు సోమనబోయిన సుధాకర్‌యాదవ్, కడారి స్వామి, యాదవ్ బందెల రాములు, అంతటి రమేశ్, బొక్క పురుషోత్తంరెడ్డి, దోమల సతీశ్, ముక్కాంముల దుర్గయ్య, ఎస్‌కే చాంద్, బద్దుల రమేశ్, ఆవుల నరేందర్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సాల్వేరు అశోక్, బత్తుల వెంకటేశం, పోత రాజు సాయి పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగకండి.. అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

చిట్యాల: ప్రతి పక్ష పార్టీల ప్రలోభాలకు లొంగవద్దని అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వనిపాకల, వట్టిమర్తి గ్రామాల్లో శనివారం రాత్రి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఉన్న పథకాలను పకడ్బందీగా అమలు చేయడంతోపాటు మరెన్నో కొత్త పథకాలు అమలవుతాయని వివరించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన రోడ్డు షోలో మాట్లాడుతూ ప్రతి పక్ష పార్టీల నాయకులు అచరణ సాధ్యంకాని హామీలను ఇస్తూ ప్రజలను అయోమయం చేస్తుందని విమర్శించారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఇటీవల పార్టీ మారిన ఓ వ్యక్తి గతంలో ఇదే ప్రభుత్వంలో ఉండి నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి చేయకపోగా ప్రజలను భయాందోళనకు గురి చేశారని వివరించారు. మరోసారి అలాంటి వ్యక్తికి ఓటు వేస్తే నియోజకవర్గం మరింత వెనకబాటుకు గురవుతుందని అన్నారు. కార్యక్రమాల్లో కర్నాటి ఉప్పల్‌రెడ్డి, మేడి ఉపేందర్, మేడి యాదయ్య, శ్రీకాంత్‌రెడ్డి, మేడి రాజు, పర్నె నరేందర్‌రెడ్డి, జాల పద్మ పాల్గొన్నారు.

రామన్నపేట : కక్కిరేణిలో సభకు హాజరైన ప్రజలు

ఎమ్మెల్యే చిరుమర్తికి లారీ ఓనర్ల మద్దతు

చిట్యాల, నవంబర్ 11 : బీఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శనివారం అసోసియేషన్ కార్యాలయం వద్దకు ఎమ్మెల్యేను వారు మర్యాద పూర్వకంగా ఆహ్వానించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు సంబంధించిన ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గతంలో పలు సమస్యలు పరిష్కరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందరూ తన గెలుపు కోసం తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. సంఘం అధ్యక్షుడు జగిని భిక్షంరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తికి లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ఎల్లప్పుడు సహకరిస్తామన్నారు. ల మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడుపొన్నం లక్ష్మయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, శేపూరి రవీందర్, గుండెబోయిన సైదులు, గోధుమగడ్డ జలంధర్ రెడ్డి, బెల్లి సత్తయ్య, జమాండ్ల శ్రీనివాసరెడ్డి, సిలివేరు శేకర్, చిత్రగంటి ప్రవీణ్, కోనేటి యల్లయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తిని మరోసారి దీవించండి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

కట్టంగూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, జడ్పీటీసీ బలరాములు

నకిరేకల్ : వల్లభాపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్‌గౌడ్

కట్టంగూర్, నవంబర్ 11 : నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రజలు అండగా ఉండాలని జిల్లా గ్రంథాలయ సస్థ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. కట్టంగూర్‌లోని పలు వార్డుల్లో శనివారం స్థానిక సాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి గెలిపించాలని ఓటర్ల అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తరాల బలరాములు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, కట్టంగూర్ ఎన్నికల ఇన్‌చార్జి పెద్ది బాలనర్సయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షుడు బొల్లెద్దు యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు చౌగోని జనార్దన్, నాయకులు అంతటి శ్రీనివాస్, కట్ట జానకిరెడ్డి, రెడ్డిపల్లి మనోహర్, మేకల రమేస్, నోముల వెంకటేశ్వర్లు, శ్రీపాద రామకృష్ణ, జిల్లా యాదయ్య, మేకల శివకుమార్, ఎరుకల మల్లేశ్, దాసరి ప్రవీణ్, అంతటి గణేశ్, మేకల సాంబయ్య, బొల్లెద్దు నర్సింహ, రాచకొండ యాదయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని వల్లభాపురం గ్రామంలో జడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేశ్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. చిరుమర్తి లింగయ్యను ఆశీర్వదించి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భీమనబోయిన ప్రసాద్, ఉపాధ్యక్షుడు నిమ్మల సైదులు, మాజీ సర్పంచి భీమనబోయిన వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మాద లక్ష్మీనారాయణ, బత్తిని రామకృష్ణ, అంబటి శ్రీనివాస్, మొరుసు శ్రీనివాస్, కాడింగు సైదులు, జోగు వెంకన్న, భూపతి సైదులు, లింగస్వామి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

శాలిగౌరారం : గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు సర్వయ్య

శాలిగౌరారం, నవంబర్ 11: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు మామిడి సర్వయ్య అన్నారు. మండలంలోని ఊట్కూర్ గ్రామంలో పార్టీ నుంచి మూడు కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కంబాలపల్లి కృష్ణ, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల రామచంద్రు, దుబ్బ వెంకన్న, వేముల అశోక్, మహేశ్వరం వెంకన్న, ఈర్ల కిరణ్, వేముల మనోజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

- నార్కట్‌పల్లి ఎంపీపీ నరేందర్‌రెడ్డి

చెర్వుగట్టులో సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నరేందర్‌రెడ్డి

నార్కట్‌పల్లి నవంబర్ 12 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించి కారు గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో శనివారం నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్యారంటీ లేని పథకాలతో కాంగ్రెస్ వారు ఊర్లో తిరుగు తున్నారని వారికి బీఆర్ఎస్ పథకాలను అర్థమైయ్యేలా చెప్పాలన్నారు. ఇంటింటికీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో బీఆఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ యానాల అశోక్ రెడ్డి, ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, కొండూరి శంకర్, మేడి శంకర్, మేకల కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

విత్తనోత్పత్తికి రైతులకు అవకాశం

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 10 : కల్తీలేని నాణ్యమైన వివిధ రకాల విత్తనాలను ఉత్పత్తి చేసేందుకు రైతులకు అవకాశం కల్పిస్తున్నట్లు మిర్యాలగూడలోని నందిపహాడ్ విత్తన శుద్ధి కేంద్రం రీజినల్ మేనేజర్ కృష్ణవేణి అన్నారు. శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యాసంగి సీజన్‌లో వరి కే.ఎన్ఎం-1638, పీకేవీ-హెచ్ఎంటీ, ఎంటీఓ -1010, కేఎన్ఎం-118, జేబీఎల్-24423, ఆర్ఎన్ఆర్-29325 వంటి రకాల విత్తనాలు, పెసలు డబ్ల్యూజీజీ -42 రకం, వేరుశనగ లేపాక్షి-1812, కే-6 రకం విత్తలను పండి ంచేందుకు ముందుకు వచ్చే రైతులకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతులు విత్తనోత్పత్తి మెళకువలు పాటించి విత్తనాలను ఉత్పత్తి చేసి సంస్థకు అందించాల్సి ఉంటుందని, అందుకు గానూ క్వింటాకు మార్కెట్ ధరకన్నా 20 శాతం అదనపు ధర చెల్లిస్తామని పేర్కొన్నారు.

అందుబాటులో విత్తనాలు

యాసంగి సీజన్‌కు రైతులకు కావాల్సిన విత్తనాలను పీఏసీఎస్, ఏఆర్ఎస్‌కే ద్వారా అందుబాటులో ఉంచినట్లు ఆర్ఎం తెలిపారు. మినుములు, పెసర, వేరుశనగ, వరి విత్తనాలు 918 క్వింటాళ్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. కావాల్సిన రైతులు విత్తన శుద్ధి కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

ఓటు హక్కు గొప్ప వరం

నకిరేకల్ ఇందిరాగాంధీ సెంటర్‌లో సీవిజిల్ యాప్‌పై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌హెచ్‌పీఎస్ జాతీయ చైర్మన్ కేశవులు, పక్కన ఎస్ఐ గోపికృష్ణ

నకిరేకల్, నవంబర్ 11 : భారత రాజ్యాంగం కల్పించిన గొప్పవరం ఓటు హక్కు అని సమాచార హక్కు పరిరక్షణ సమితి ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లో శనివారం ప్రయాణికులు, ఓటర్లకు సీ విజిల్ యాప్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని, భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన గొప్పవరం ఓటు హక్కు అని, ఓటుపై సమసమాజ నిర్మాణం, భావి భవిష్యత్తు ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నకిరేకల్ ఆర్ఐ రాంప్రసాద్, ఎస్ఐ గోపికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ చిరంజీవి, కోఆర్డినేటర్ అనిల్, కట్టా శ్రీనివాస్ పాల్గొన్నారు.